విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 20 సెప్టెంబరు 2024 8 పేజీలు

మంచిరోజు చూసుకొని జనసేనలో చేరుతున్నాను నాతో పాటు కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు కూడా చేరుతారు ఒంగోలులో పవన్ సమక్షంలోనే నా చేరిక పదవుల కోసం కాదు గౌరవం కోసమే పార్టీ మారా కూటమి నాయకులతో కలిసి పనిచేయడానికి నేను సిద్ధం పవన్ కల్యాణ్ ఏ బాధ్యత అప్పగించినా ఆయనకు చెడ్డపేరు రాకుండా నిర్వర్తిస్తా పవన్‌తో కలిసిన తరువాత మీడియాతో బాలినేని

పదవుల కోసం కాదు...

పవన్‌తో బాలినేని భేటీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిశారు. తాడేపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గంటకు పైగా పవన్ బాలినేని భేటీ అయ్యారు. పదవులు కోసం కాదు గౌరవం కోసమే వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరుతున్నట్లు బాలినేని పేర్కొన్నారు. సుమారు గంటకు పైగా బాలినేని శ్రీనివాసరెడ్డి పవన్ కళ్యాణ్‌తో ఏకాంతంగా బేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య పలు అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే బాలినేని జనసేన పార్టీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తరువాత మీడియాతో మాట్లాడారు. దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనకు రాజకీయ భిక్ష పెట్టారని, ఆయన కుమారునిగా జగన్మోహన్‌రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఉమ్మడి రాష్ట్రంలోని తన మంత్రి పదవిని తుణప్రాయంగా వదిలేసి జగన్మోహన్‌రెడ్డి వెంట నడిచానని, అయితే తనను అడుగడుగునా పార్టీలో జగన్మోహన్‌రెడ్డి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ బరాయించి వైసీపీలో కొనసాగానని అన్నారు. ఎన్నికల ముందు ఒంగోలులో 24 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జగన్మోహన్‌రెడ్డి వస్తే వేదికపైన కనీసం నా పేరును కూడా ఉజ్జాయించడానికి జగన్ ఇష్టపడలేదని అన్నారు.

అదే పవన్ కళ్యాణ్‌ను రెండు మూడు బహిరంగ సభల్లో మాట్లాడుతూ వైసీపీలో కూడా కొంతమంది మంచివారు ఉన్నారని, వారిలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఒకరని రెండుమూడుసార్లు ప్రస్తావించడం తనను ఆనందానికి గురిచేసిందని అన్నారు. అప్పుడే పవన్ కళ్యాణ్

మిగతా 2 లో ...

బాపట్ల జిల్లా విజన్ కోసం
ప్రణాళిక సిద్ధం చేయాలి
కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటమురళి అధికారులను ఆదేశించారు. తొలుత రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రాజధాని నుంచి గురువారం జరిగిన వీక్షణ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్‌లు హాజరయ్యారు.స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు.ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు.తీర ప్రాంతాలున్న జిల్లాలో మత్స్య సంపద వృద్ధిని ఉటంకిస్తూ ప్రణాళికలు ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు లక్ష్యంతో పనిచేయాలన్నారు. రూపొందించే విజన్ డాక్యుమెంట్ ను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు.ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే

మిగతా2లో

రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్
కలెక్టర్ తమీమ్ అన్సారీయా సందర్శన

2లో

చీరాల ఉప ఖజానా అధికారి భాగ్యలక్ష్మి సరెండర్

విశాలాంధ్ర - బాపట్ల : అవినీతి ఆరోపణ లపై చీరాల ఉప ఖజానా అధికారి కె.భాగ్యలక్ష్మిని సరెండర్ చేస్తూ కలెక్టర్ జె.వెంకట మురళి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

చీరాల ఉప ఖజానా కార్యాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై తక్షణమే స్పందించారు. ఆర్డీవో సూర్య నారాయణరెడ్డిని ఇటీవల విచారణ అధికారిగా నియమించా రు.ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా ఉపఖజానా అధికారి కె.భాగ్యలక్ష్మిని సరెండర్ చేశారు.ఆ కార్యాలయంలో పనిచేస్తున్న మిగిలిన సిబ్బంది మొత్తంపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరిగింది.

అందులో భాగంగా ప్రకాశం జిల్లాలోని దూర ప్రాంతాలకు బదిలీ చేస్తున్నట్లు ఖజానాశాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి కలెక్టర్ లేఖ పంపారు.తక్షణమే అక్కడ సిబ్బంది బదిలీ కానున్నారని కలెక్టర్ తెలిపారు.

ఓల్డ్ మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయండి

8లో

మానవత్వం చాటిన మంత్రి గొట్టిపాటి

- చిన్నారి ట్రీట్ మెంట్‌కు ఆర్థిక సాయం
- అధికారుల అలసత్వంపై ఫిర్యాదులు,చర్యలకు వినతులు
- గ్రీవెన్స్‌కు పోటెత్తిన అర్జీదారులు

విశాలాంధ్ర - అద్దంకి : నాలుగు సంవత్సరాలు ఉన్న తన పాపకు చిన్నమెదడు ఎదుగుదల లేదని కూర్చోవడం,నడవడం, మాట్లాడటం లేదని ట్రీట్ మెంట్‌కు హైదరాబాద్ తీసుకెళ్లమని చెబుతున్నారని ఇప్పటికే పాప ట్రీట్ మెంట్ కోసం లక్షల రూపాయలు ఖర్చుచేశామని ఇక తమ వద్ద డబ్బులు లేవని తమను ఆదుకొని పాప ట్రీట్ మెంట్‌కు సాయం చేయాలని తిరుపతి జిల్లా నాయుడు పేటకు చెందిన బి.రంజిత్ గురువారం

టీడీపీ కేంద్రకార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అభ్యర్థించగా పాప పరిస్థితికి చలించిపోయిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే వారికి రూ.20,000ల ఆర్థికసాయం అందించారు. ట్రీట్‌మెంట్ అందించేందుకు చర్యలు

మిగతా 2 లో ...

పదవుల కోసం కాదు..

(మొదటిపేజీ తరువాయి)

మనస్తత్వం ఏమిటో ఆయన నిజాయితీ ఏమిటో అర్థమైందని తెలిపారు. ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్‌తో బేటీ అయింది లేదని, ఇప్పటి వరకు నా పేరును ప్రస్తావించడం అది గదా నాయకత్వ లక్షణం అంటే అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు చిన్న కమ్యూనికేషన్ గ్యాప్ వలనే నేను జనసేన తరపున పోటీ చేయలేదని తెలిపారు. ప్రస్తుతం విలువలు లేని పార్టీలో ఉండటానికి నా మనసు అంగీకరించకే వైసీపీకి రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ తనను జనసేనలోకి ఆహ్వానించారని, అందుకే జనసేనలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. తనకు ఏ పదవి అవసరం లేదని, కూటమి ప్రభుత్వంలో మా అధినేత పవన్ కళ్యాణ్ ఏది ఆదేశిస్తే ఆ పనిచేయడమే ప్రస్తుతం నా ముందు ఉన్న కర్తవ్యం అని స్పష్టం చేశారు. మంచిరోజు చూసుకొని ఒంగోలుకే పవన్ కళ్యాణ్‌ను ఆహ్వానించి ఆయన సమక్షంలోనే జనసేనలో చేరుతున్నట్లు తెలిపారు. ఒకటిరెండు మంచి రోజుల తేదీలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి జనసేన పార్టీలో తనతో పాటు కొంతమంది కార్పొరేటర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు మాజీ ఎమ్మెల్యేలు కూడా జనసేనలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. నాగురించి ఎవరైనా వైసీపీవాళ్లు విమర్శిస్తే నేను సమాధానం చెబుతానే తప్ప ప్రస్తుతం ఆ పార్టీలో నుంచి బయటకు వచ్చిన తరువాత ఆ పార్టీ మీద కానీ ఆ పార్టీ నాయకుల మీద విమర్శలు చేయడం నా నైజం కాదని తెలిపారు.

రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారీయా సందర్శన

విశాలాంధ్ర-ఒంగోలు : కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ నూతన బ్లడ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారీయా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ హెూదాలో గురువారం ఉదయం సందర్శించారు. వారిని రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. మొదటగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ హెన్రీ డోలాల్ట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు గత కొన్నేళ్లుగా చేసిన కృషిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా చైర్మన్ ప్రకాష్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లోని మూడు కోట్ల ఆధునిక పరికరాలను, వాటి పనితీరును బ్లడ్ సెంటర్ మెఫికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది వివరించారు. అనంతరం రెడ్ క్రాస్ యొక్క ఒక ఎకరా ప్రాంగణం మొత్తం పరిశీలించారు. బ్లడ్ సెంటర్ కు వచ్చేందుకు మున్సిపల్ ఫిల్టర్ బెడ్ నుండి మరో మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకు కావలసిన ఆదేశాలను కమీషనర్ ఇస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ ఎదుర్కొంటున్న నిధుల కొరత గురించి మేనేజింగ్ కమిటీ తెలియచేయగా వెంటనే రెడ్ క్రాస్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహిస్తానని అలాగే మైనింగ్ చెస్ నుండి మరియు సిఎస్ఆర్ నిధుల కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సిఈఓ మరియు సెక్రటరీ లోకేశ్వరరావు, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి కోశాధికారి రాఘవ, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి రెడ్డి, కత్తి శ్రీనివాసరావు, శ్రీరాంరెడ్డి, ప్రసన్న రాజు, జనార్దన్, ఇక్బాల్ నాయంతుల్లా బాషా, పవన్, మారెళ్ల సుబ్బారావు మెడికల్ ఆఫీసర్ కృష్ణ ఏఓ సుధాకర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన మంత్రి గొట్టిపాటి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నారు.గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీదారుల నుండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ అశోక్ బాబు,ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు అర్జీలు స్వీకరించారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నారు.ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కొండపల్లికి చెందిన తలారి రంగారావు విజ్ఞప్తి చేస్తూ తాను మాల కులంకు చెందిన వాడనని 2018లో టాటా హిటాచీ ఎక్స్కవేటర్‌ను కొనుగోలు చేసి వైసీపీ నాయకుడు జి. కొండూరు ఎంపీపీ వేములకొండ తిరుపతి రావు,వేములకొండ సాంబశివరావులకు నెలకు రూ.1,40,000 చొప్పున అద్దెకు నిమిత్తం వారికి ఇవ్వడం జరిగిందని 2022 ఫిబ్రవరి తరువాత అద్దె చెల్లించకుండా వెళ్లి అడిగితే అద్దె చెల్లించేది లేదు బండి ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని గురువారం గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.వారి నుండి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.గుంటూరు జిల్లా తాడికొండ మండలానికి చెందిన చుంటు సీతమ్మ విజ్ఞప్తి చేస్తూ భూమిని ఆన్ లైన్ ఎక్కించకుండా అధికారులు తాత్సారం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మండల కార్యాలయానికి వెళితే సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించామని తప్పుడు మెసేజ్‌లు పంపుతున్నారని అట్టి అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్ లో వేడుకున్నారు.యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు విజ్ఞప్తి చేస్తూ గతంలో అనేక సంవత్సరాలు వాచ్,వార్డులుగా పనిచేస్తూ ఐటిఐ అర్హత ఉన్నవారిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలన్న కోర్టు ఆదేశాలమేరకు తాము స్కిల్ ఆపరేటర్లుగా నియమింపబడ్డామని కాని స్కిల్ వర్కర్లకు ఇస్తున్న వేతనం కాకుండా సదరు వాచ్ మెన్ కు ఇస్తున్న జీతం కంటే తక్కువ వేతనం ఇస్తున్నారని మొరపెట్టుకున్నారు.తమకు స్కిల్ ఆపరేటర్లకు అందే జీతం ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన మాలేపాటి రవీంద్ర విజ్ఞప్తి చేస్తూ తమ సొంత మండలంలో వైసీపీ పార్టీకి చెందిన వారిని స్థానిక ఎమ్మెల్యే తన వర్గంగా చేర్చుకుని టీడీపీని రెండు వర్గాలుగా చీల్చి అటు పార్టీకి ఇటు తమకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని ఆయన వ్యవహారశైలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పార్టీకోసం అహర్నిశలు కష్టపడి నేడు నిస్సహాయ స్థితిలో ఉన్నామని గ్రీవెన్స్ లో నేతల ముందు వాపోయారు.42 సంవత్సరాలుగా టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని వేడుకున్నారు.ఏలూరు జిల్లా నిడమ్మ్రరు మండలం ఆమదాలపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో తమ భూమి 4.55 సెంట్లు ముదునూరి గోపాలకృష్ణంరాజు వారి కుమార్తె దివ్య కబ్జా చేశారని దీనిపై కోర్టుకు వెళ్లగా ఆ భూమి మాకే అప్పగించమని వారిని ఖాళీ చేయించాలన్నదని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ఓగిరాల మహేష్ బాబు గ్రీవెన్స్ లో తన ఆవేదనను వ్యక్తం చేశాడు.వారిని ఖాళీచేయించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.ట్రాన్స్ ఫార్మర్, కరెంట్ స్థంభాలు,సర్వీస్ నెంబర్ కోసం 16 సంత్సరాల నుండి తిరుగుతున్నానని ఎందరో అధికారులు మారుతున్నారు కాని తనకు మాత్రం పనులు జరగడంలేదని తిరగ్గా తిరగ్గా ట్రాన్స్ ఫార్మర్,లైన్ బిగించారు కని సర్వీస్ నెంబర్ ఇవ్వలేదని సర్వీస్ నెంబర్ ఇప్పించి న్యాయం చేయాలని మంత్రి గోట్టిపాటికి అట్లూరి,వేణుగోపాల్,అటలూరి భాస్కర్ విజ్ఞప్తి చేశారు.విజయనగరం జల్లా నెల్లిమర్ల మండలం మధుపాడ గ్రామానికి చెందిన ఎన్. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 1లో గల 8.13 సెంట్ల భూమిలో 1.30 సెంట్లను బీసీ కాలనీకి కేటాయించగా మిగతా భూమిని 22ఎలో పెట్టారని దాంతో క్రయ విక్రయాలు ఆగిపోయి ఇబ్బందులు పడుతున్నామని దయ చేసి సమస్యను పరిష్కరించాలాని విజ్ఞప్తి చేశారు.నంద్యాల జిల్లా నంద్యాల టౌన్‌కు చెందిన ఎన్.రమాదేవి విజ్ఞప్తి చేస్తూ తమకు నంద్యాల టౌన్‌లో వారసత్వంగా వచ్చిన నాలుగు సెంట్ల స్థలం ఉందని దాన్ని కొట్టేసేందుకు కె.నారాయణరెడ్డి ప్రయత్నించగా కోర్టు రామాదేవికే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని దాన్ని కొట్టేసేందుకు యత్నించిన వ్యక్తి చనిపోవడంతో జి.గణేష్ అనే మరో వ్యక్తి స్థలాన్ని కబ్జా చేసి సెటిల్ మెంట్‌కు రమ్మని బెదిరిస్తున్నాడని ఆమె గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. 2018 డీఎస్సీ పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ స్పోర్ట్స్ కోటాలో జిల్లా విద్యాశాఖ, గౌరవ కలెక్టర్ ధృవీకరించిన మెరిట్ లిస్ట్‌లో మొదటి ప్లేస్‌లో ఉన్న తనకు అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చి 4 రోజులు పాఠశాలకు వెళ్లి ఉద్యోగం నిర్వహించిన తరువాత కూడా తనను ఆపీ అక్రమంగా ఇ. మహేష్ అనే వ్యక్తికి ఉద్యోగం ఇచ్చారని ఈ అక్రమానికి పాల్పడిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కె.సురేష్ కుమార్ బంధు ప్రీతితో ఈ పని చేశారని ఈ అక్రమ నియామకంపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజవర్గం,కంబదూరు మండలం కూరాకుల పల్లి గ్రామానికి చెందిన గాజుల పుష్పవతి గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలోని కోవూరు కోఆపరేటీవ్ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు 230 మంది విజ్ఞప్తి చేస్తూ.. తాము షుగన్ ఫ్యాక్టరీ నందు కన్సాలిడేట్ ఎన్.ఎం.ఆర్ లుగా గత 40 సంవత్సరాలుగా పనిచేసి ఉన్నామని యాజమాన్యం ఫ్యాక్టరీని 2013లో మూసి వేశారని కాని తమకు రావాల్సిన బకాయిలు ఇంకా ఇవ్వలేదని తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించి ఆదుకోవాలని వారు అభ్యర్థించారు.విటితో పాటు గ్రామాల్లో సీసీ రోడ్లు,వీధి లైట్లకోసం పలు అర్జీలు అందగా సీఎంఆర్ఎఫ్ అందించి ఆదుకోవాలని పలువురు నేతలను వేడుకున్నారు.మరికొందరు అధికారులు బదిలీలకోసం అభ్యర్థించగా ఉద్యోగాలకోసం నిరుద్యోగులు వినతులు అందించారు.అర్జీలు స్వీకరించిన నేతలు కలెక్టర్, ఎస్పీలతో పాటు సంబంధిత మండల అధికారులకూ ఫోన్లు చేసి సమస్యలను వివరించి పరిష్కరించాలని తెలిపారు.

బల్వంతరాయ్ మెహతా కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు..పంచాయితీరాజ్ సంస్థల స్థాపనకు బల్వంతరాయ్ మెహతా చేసిన కృషి ప్రశంసనీయమని అఖిల భారత పంచాయితీ పరిషత్(న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయితీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. స్థానిక ఇన్నర్ రింగ్‌రోడ్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ పరిషత్ కార్యాలయంలో దేశ పంచాయితీరాజ్ పితామహులు, స్వాతంత్ర్య సమరయోధులు బల్వంతరాయ్ మెహతా 59వ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా బల్వంతరాయ్ మెహతా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ 1957వ సంవత్సరంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ పని తీరును మెరుగు పరచటానికి ఏర్పాటు చేసిన జాతీయ సెంట్రల్ కమిటీకి బల్వంతరాయ్ మెహతా నాయకత్వం వహించారన్నారు. ఇవి స్థానిక పరిపాలన స్థాయిలో సమస్యలను పరిష్కరించటానికి ఎంతో ఉపయోగపడ్డాయని, మెహతా నేతృత్వంలో కమిటీ మూడంచెల పంచాయితీరాజ్ సంస్థల వ్యవస్థను సూచించినట్లు చెప్పారు. అది చివరికి భారతదేశం అంతటా రూపుదిద్దుకుందని ఆయన కొనియాడారు. 1955-57 మధ్య లోక్‌సభ అంచనాల కమిటీకి చైర్మన్‌గా కూడా ఆయన వ్యవహరించారని జాస్తి వీరాంజనేయులు వెల్లడించారు.

వైభవంగా 'అతుల్ ఆటో' షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆటో వ్యాపార రంగంలో అగ్రగామిగా పేరుగాంచిన 'అతుల్ ఆటోస్' షోరూమ్ గుంటూరు ఆటోనగర్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినట్టు అతుల్ ఆటో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ చంద్ర, రామ్‌కోర్ మేనేజింగ్ పార్టనర్ ప్రకాశరావు తెలిపారు. 29 యేళ్ళ అనుభవం కలిగిన రామ్ కోర్ డీలర్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన 'అతుల్ ఆటోస్' షోరూమ్‌ను నీరజ్ చంద్ర, ప్రకాశరావు అతిథులుగా హాజరై గురువారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటోలను ఆవిష్కరించి మొదటి కస్టమర్లకు తాళాలు అందజేశారు. అనంతరం నీరజ్ చంద్ర మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అతుల్ ఆటో సేవలు అందిస్తుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా వాహనాలను ప్రవేశపెడుతున్నామన్నారు.

బాపట్ల జిల్లా విజన్ కోసం

ప్రణాళిక సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

స్టేషన్, బస్టాండ్, ప్రభుత్వ కార్యాలయాలు,తదితర ముఖ్య సెంటర్లలో క్యూ ఆర్ కోడ్ ఉంచుతామన్నారు.క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచవచ్చన్నారు.అన్ని కళాశాల లోని విద్యార్థులకు విజన్ డాక్యుమెంట్ అందేలా చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించాలన్నారు.సాంకేతిక రంగంపై అవగాహన లేని వారి కొరకు అన్ని ఎండీవో కార్యాలయాలలో డ్రాప్ బాక్సులు ఉంచాలన్నారు.ఈనెల 31వ తేదీలోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించి మండల స్థాయిలో విజన్ డాక్యుమెంట్ రూ పొందించాలన్నారు. అక్టోబర్ 15వ తేదీ నాటికి జిల్లా స్థాయిలో డాక్యుమెంటరీ పూర్తి చేయాలని ఆదేశించారు.బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం అభివృద్ధిపై ప్రణాళికలు ఉండాలన్నారు. ఆక్వా, వ్యవసాయ,పర్యాటక రంగాలపై సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు.ఆక్వా సాగు,ఆక్వా పార్కు, ప్రాసెసింగ్ యూనిట్లు, బీచ్ టూరిజం,చేనేత పార్కు అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అంశాలను ఇందులో జోడించాలన్నారు.పురుగు మందు లు లేని వ్యవసాయ ఉత్పత్తుల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐ మాధవరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్సై కే మాధవ రావు తెలిపారు. రెండు రోజుల క్రితం హనుమంతుని పాడు మండల ఎస్సైగా నియమితులైన వారు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ హెచ్ఎంపాడు మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి నట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై మాధవరావు తెలిపారు.

ఎమ్మెల్యే ఉగ్రను మార్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : నూతన ఎస్ఐగా పామూరులో బాధ్యతలు స్వీకరించిన టి కిషోర్ బాబు గురువారం ఎమ్మెల్యే ము క్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా శాంతి భద్రతలను కాపాడుటలో చర్యలు తీసుకోవా లన్నారు. చట్ట వ్యతిరేక వ్యతిరేక కార్యకలాపాలను అణిచివే యాలని, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఎస్ఐ కిషోర్ బాబుకు సూచనలు చేశారు.

పువ్వాడిని పరామర్శించిన బొల్లా

విశాలాంధ్ర-పామూరు : మండల టీడీపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కాలికి స్వల్ప గాయం కావడంతో కర్నూలులో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు గురువారం కర్నూలు వెళ్లి పువ్వాడి వెంక టేశ్వర్లును పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకొని మండల అభివృద్ధి కార్యక్ర మాలలో చురుగ్గా పాల్గొనాలని నరసింహారావు ఆకాంక్షించారు. పరామర్శించిన మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, యస్.కె మహబూబ్ బాషలు ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మోటుపల్లి, పందువ నాగులవరం, జాల్లపాలెం, గుడిపాటిపల్లి, కంకణంపాడు, వెలిగండ్ల, ఇమ్మడి చెరువు తదితర గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. మండలంలోని హుస్సేన్‌పురం పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యా యులు గ్రామస్థాయి సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని జయంతి

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతి నాయుడు 86వ జయంతి వేడుకలను శుక్రవారం మోపాడు, బొట్లగూడూరు గ్రామాల్లో నిర్వహి స్తున్నట్లు మోపాడు టీడీపీ నాయకులు దేవరపు మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. మోపాడులోని ఇరిగినేని ఘాటు వద్ద నివాళులర్పించి అనంతరం బొట్లగూడూరులో ఇరిగినేని విగ్రహం వద్ద నివాళులర్పించనున్నారు. అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఎంఈఓ కే వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ (2) కే వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్ఎంసి చైర్మన్ చౌక్కా శేషయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రా రంభించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎల్ మాధవిలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినట్లయితే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం అండర్ 17 బాలుర విభాగంలో ఫస్ట్ వి సతీష్ కుమార్ (పూరి మెట్ల) సెకండ్ వై సల్మాన్ (పూరిమెట్ల) థర్డ్ టి చింటూ ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అండర్ 14 బాలికల విభాగంలో ఎస్కే సోఫియా ఫస్ట్ (మోడల్ స్కూల్) సెకండ్ షాన్వి ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, థర్డ్ పి గంగా జోష్న(మోడల్ స్కూల్) యోగ అండర్17 బాలికల విభాగంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సెకండ్, (ముండ్లమూరు) అండర్ 14 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(వేముల) అండర్ 14 బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ముండ్లమూరు) లాంగ్ జంప్ అండర్ 14 బాలుర విభాగంలో ఎన్ బాల మహేష్ (పూరి మెట్ల) టి అఖిల్ (ముండ్లమూరు) బి మధు కిరణ్ (ముండ్లమూరు) 200 మీటర్ల పరుగు బాలుర విభాగంలో ఎన్ బాల మహేష్(పూరిమెట్ల) ఆర్ నాగచైతన్య (ఈదర) కే రవి ఏపీ మోడల్ స్కూల్ (ముండ్లమూరు) 200 మీటర్ల అండర్ 14 బాలికలా విభాగంలో సోఫియా మోడల్ స్కూల్ (ముండ్లమూరు) కే శ్రావణ సాయి హై స్కూల్(మారెళ్ళ) జి కావ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ముండ్లమూరు) 200 మీటర్ల 17 అండర్ బాలురు విభాగంలో కే శ్రీను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ముండ్లమూరు) కే పవన్ కుమార్ (ముండ్లమూరు) వి సతీష్ కుమార్(పూరిమెట్ల),200 మీటర్ల 17 బాలికల పరుగు విభాగంలో కే సునీత (ఈదర) షాట్ పుట్అండర్ 14 బాలిక విభాగంలో ఐసు (ముండ్లమూరు) కే శ్రావణ సాయి(మారెళ్ళ) కే లలిత రెడ్డి (వేముల) లు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కేఎస్ఆర్ కోటేశ్వరరావు, ఎన్ కే హజరత్ అలీ, చక్రపాణి, శ్రీనివాసరావు, భారతి, ఏడు కొండలు, ఆంజనేయులు, సుభాషిని, శ్రీదేవి ఫిజికల్ డైరెక్టర్లు జి భావన్నారాయణ, కే బాలు, పుణ్యవతి, రాము డు, తిరుపతి స్వామి, విజయ్, గోపి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ నీలోఫర్ బేగం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : కందరాల బలోపేతానికి అలసటను అధిగమించడానికి సమతుల ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూప ర్‌వైజర్ షేక్ నీలోఫర్ బేగం అన్నారు. పోషణ మాసం సందర్భంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం తినే ఆహారం సంపూర్ణంగా ఉండాలని, అన్ని పోషకాలు అందే విధంగా సమతుల ఆహారం తీసుకోవడంతోపాటు శారీరక శ్రమ, వ్యాయామం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా రక్తహీనతపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. అనంతరం కిశోర బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించి వారి హెచ్ బీ శాతాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సీహెచ్ ఓ హబీబ్ ఖాన్, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ కే శంషాద్ బీ, వి. రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల: మండలంలోని మోటుపల్లి, పందువ నాగులవరం, జాల్లపాలెం, గుడిపాటి పల్లి, కంకణంపాడు, వెలిగండ్ల, ఇమ్మడి చెరువు తదితర గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీలో జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్ర మంలో ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

సీఐని టీడీపీ నాయకులు సన్మానం

విశాలాంధ్ర- వెలిగండ్ల సెప్టెంబర్ : సీఐ భీమా నాయక్ ను కనిగిరి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల మండల టీడీపీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మండల టీడీపీ నాయకులతో కలిసి గురు వారం పామూరు సర్కిల్ ఇనిస్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇనిస్పెక్టర్ (సీఐ) భీమా నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేసరి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

చిలంకూర్ ఉన్నత పాఠశాలలో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : పోషకాహార మాస ఉత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో బాలికలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగనవాడి కార్యకర్తలు పోషక పదార్థాలను ప్రదర్శించి వాటిలో ఉండే పోషకాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. తదుపరి పోషకాహార ప్రాముఖ్యతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది, ఎంఎల్ హెచ్ పి బి .రత్నకుమారి, ఏఎన్ ఎం షేక్ షకీనా, ఎంఎస్‌కె సరోజినీ, అంగన్వాడీ కార్యకర్తలు ఎలిజబెత్, విజయ్ కుమారి, లక్ష్మీ ప్రసన్న ఆశా వర్కర్స్ పద్మ కుమారి, మేరీ, హెల్పర్స్ ధనమ్మ, సంపూర్ణ, వెంకటలక్ష్మి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర నాయక్

విశాలాంధ్ర-కొమరోలు : నూతన ఎస్సైగా వెంకటేశ్వర నాయక్ గురువారం తన బాధ్యతలను స్వీ కరించారు. గతంలో వి.ఆర్‌లో ఉన్న వెంకటేశ్వర నాయక్ ఎస్పీ ఆదేశాలతో కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా విధులు నిర్వ హిస్తున్న మధుసూదన్‌రావు వెలిగండ్లకు బదిలీఅయ్యారు. మండలంలో శాంతిభద్రతలు పర్యవేక్షి స్తామని ఎస్సై వెంకటేశ్వర నాయక్ అన్నారు.

పామూరు ఎస్ఐగా కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : నూతన ఎస్ఐగా టి కిషోర్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఒంగోలు వన్ టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తీసుకునే చర్యలకు తోపుడు బండ్లు, వ్యాపారస్తులు, వాహనదారు లు సహకరించాలని కోరారు.

సీఐ భీమానాయక్‌ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : సీఐ భీమా నాయక్‌ను కనిగిరి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మండల టీడీపీ నాయకులతో కలిసి గురువారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇనిస్పెక్టర్(సీఐ) భీమా నాయక్‌ను మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రా మికవేత్త శ్యామల కాశిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేసరి రమణారెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ సిపినాయకుడు చాట్ల ప్రేమయ్య, రాజమ్మ దంపతుల కుమారుడు వరుడు చాట్ల పృధ్వీరాజ్ వధువు కిన్నెరల వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవ రులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సీపీ మండల మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య, ముండ్లమూరు ఎంపీటీసీ గంది నాగేంద్రం ఏలియా, సోమేపల్లి సుబ్బయ్య, పాలడుగు చిరంజీవి, గండి పేతురు, ఇత్తడి ప్రభాకర్‌రావు, మేదరమెట్ల వీరయ్య, గండి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో 'హెల్దీ ఇండియా'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి నెల గురువారం నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బుర్రిపాలెం శ్రీచైతన్య పాఠశాల నందు గురువారం 'హెల్దీ ఇండియా'కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాసవి స్కిన్ అండ్ హెయిర్ లేజర్ హాస్పిటల్ డాక్టర్ పి.ప్రవీణ్ విద్యార్థులకు ప్రత్యేక చెకప్ నిర్వహించి తగు సూచనలు అందజేశారు.

అట్టహాసంగా షేక్ సైదా ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షునిగా షేక్ సైదా గారు ప్రమాణ స్వీకారం చేశారు. దానికి ముందు ఒంగోలు పట్టణం రంగారాయుడు చెరువు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయి బాబా గుడి వద్ద నుండి గద్దలగుంటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్ మరియు కైపు వెంకట కృష్ణా రెడ్డి ఏర్పాటు చేసిన గజమాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పార్టీ ఆఫీసులో జరిగిన మీటింగులో మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి నరెడ్డి తులసి రెడ్డి షేక్ సైదా చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా మాట్లాడుతూ తనకు ఇంత కీలక బాధ్యతకు అప్పచెప్పి పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసారు. తన మీద పెట్టిన బాధ్యతకు పూర్తిగా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నరెడ్డి తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం పాల్గొన్నారు. తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీమతి షర్మిలాని ముఖ్యమంత్రిగా అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసుకోవాలి అని పిలుపు నిచ్చారు. కూటమిలో ఇప్పటికే లుకలుకలు మొదలు అయ్యాయి అని, పవన్ కళ్యాణ్‌కు, నారా లోకేష్‌కి పొంతన కుదరట్లేదు అని, కూటమి త్వరలోనే కుప్పకూల బోతుంది అని తెలియజేసారు. వైసిపి పార్టీ కూడా పూర్తిగా బలహీన పడింది అన్నారు. మస్తాన్ వలీ మాట్లాడుతూ కేంద్రంలో అలాగే రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగు తుంది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన అధికార ప్రతినిధి నరెడ్డి తులసి రెడ్డి,పార్టీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఒంగోలు నగర అధ్యక్షులు తురకపల్లినాగలక్ష్మి,సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, సీపీఐ వెంకట రావు, మైనారిటీ సంఘం నాయకులు షేక్ రఫీ, లోక్ సత్తా పార్టీ నాయకులు రఫీ, చిలకలూరిపేట కాంగ్రెస్ నాయకులు రాధా కృష్ణ, ప్రకాశం జిల్లా నాయకులు కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున, ఉంగరాల శ్రీను గారు, బొడ్డు సతీష్, ప్రసన్న రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, దరణాసి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కైపు కృష్ణా రెడ్డి, బాల కృష్ణ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రిహాన్న భాను, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల చంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎక్స సర్వీస్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమల నాయుడు,రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడుమండల నూతన ఎస్సైగా గురువారం బి బ్రహ్మనాయుడు బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో గిద్దలూరు, నాగులుప్పలపాడు, కేకే మిట్ల మండలాలల్లో ఎస్సైగా విధులు నిర్వహించార న్నారు. ప్రస్తుతం ఈయన బదిలీలో భాగంగా తర్లుపాడు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టరన్నారు . ఈ సందర్భంగా ప్రజా రక్షణ కోసం అన్ని పార్టీల నాయకులు అధికారుల సహాయ సహకారం అవసరమన్నారు. దీంతో మండల ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారన్నారు. ప్రజా రక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు.

వరి నారుమళ్ళకు నీరు విడుదల

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని గుమ్మళంపాడు గ్రామం లోని పెద్ద చేరువు క్రింద రైతులు వరి నార్లు పోసుకోనియందు చెరువు కాలవ లాకులు ఎత్తి గురువారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్ బొడ్డపాటి రమణారావు బొడ్డపాటి వెంకటరామయ్య, నెప్పలి పున్నారావు బోడపాటి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ నెప్పల కనకయ్య బొడ్డపాటి శేషు పంచాయతీ కార్యదర్శి యన్ ప్రతాప్ కుమార్ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ

విశాలాంధ్ర-పీసీపల్లి : కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని పిసిపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి కోటయ్య గురువారం ఉగ్ర క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కొనకనమిట్ల మండల ఎస్సైగా రాజకుమార్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలం నూతన ఎస్సైగా టీ రాజ్‌కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన మాధవరావు హెచ్ఎం పాడు మండలం ఎస్సైగా బదిలీపై వెళ్లారు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌కుమార్‌ను మండలంలోని మహిళా పోలీసు లు మర్యాదపూర్వకంగా కలిసిఅభినందనలు తెలిపారు. శాలువా కప్పి ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని చౌటగోగులపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జరీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా మాట్లాడుతూ పౌష్టికాహారంతో వ్యాధులు దూరమవుతాయని రాగులు సజ్జలు జొన్నలు చిరు ధాన్యాలు ఎక్కువగా ఉంటే ఆహార పదార్ధాలను తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు అక్షరభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జరీనా తోపాటు ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలకు వరం అన్నా క్యాంటీన్లు

విశాలాంధ్ర-పొమూరు : నిరుపేదలకు అన్నా క్యాంటీన్‌లు వరము లాంటివి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నియోజకవర్గ కేంద్రమైన కనిగిరిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం పెట్టాలనే సదుద్దేశంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింద న్నారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో విజయవాడ హెల్ప్ వైద్యశాల సహకారంతో తెలుగు యువత ఆధ్వర్యంలో కాట్రగడ్డ చంద్రబాబు, బెల్లం వెంకటేశ్వర్లు, బాలిశెట్టి నాగేశ్వరావు, బెల్లం శేషారావు పర్యవేక్షణలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. ఈశిభిరంలో గుండె సంబందించి విజయవాడ హెల్ప్ వైద్యశాల డాక్టరు సాయికుమార్ 220 మందికి ఇసిజి ఇకో వైద్యపరీక్షలు నిర్వహించారు వారిలో 60 మందికి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించారు వారికి విజయవాడలో అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించి సర్జరీ చేయవలసిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ దేవరకొండ జయమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మి వరప్రసాదులు ప్రారంభించారు. కనగాల శ్రీనివాసరావు, సెల్వం, పిఆర్ఓ శివ కుమార్, ఎంపీటీసీ వెంకట్రావు, గోగినేని శేషగిరి, రాఘవరావుపాల్గొన్నారు.

వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యం.యగ్నిక్ ఆధ్వర్యంలో తుమ్మల బయలు గూడెం నందు గురువారం వైద్య శిబిరము నిర్వహించారు. సూపర్ వైజర్ సత్యనారాయణ రెడ్డి,కే. పద్మావతి,వైద్య సిబ్బంది ఏ. భరత్ భూషణ్,యం. నాగలక్ష్మి,బి. సుబ్బాయమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు దివ్యాంగులకు సాకారం

మారెళ్ళ సుబ్బారావు

విశాలాంధ్ర-ఒంగోలు : విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వైఎస్సార్ కాలనీ జక్కంపూడి నగర్‌లో దివ్యాంగులు మర్రిపూడి ఏడుకొండలు. పృథ్వీరాజ్. నరసింహమూర్తి. నాగార్జున రావులతో కూడిన ప్రతినిధి బృందం పర్యటించి 500 మంది వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఒంగోలు సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షాహనాజ్ ఆధ్వర్యంలో ఒంగోలు ట్రస్ట్ కార్యాలయంలో వారి ప్రతినిధి మర్రిపూడి ఏడుకొండలుకు దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం సహకారంతోపాటు ఎందరో దాతృత్వంతో వరద బాధితులను ఆర్థికంగా వస్తు రూపంగా మానవత్వంతో సహకారం అందించారు దివ్యాంగుడు క్రాంతి మిత్ర అందుల సంక్షేమ సంఘం నాయకులు ఏడుకొండలు కు కనపడదు వినపడదు కానీ వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న వారికి మానవత్వంతో సహకారం అందించాలని వారి ఆలోచన ఎందరుకు స్ఫూర్తినిస్తుంది. సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్ రావు మాట్లాడుతూ దివ్యాంగులైన వీరు వరద బాధితులను ఆదుకోవడం సమాజంలో ఎందరుకు ఆదర్శమని మిగతా వారికి తీసిపోని విధంగా వీరు సమాజం సేవ చేయడం గొప్ప మానవతా సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషతో పాటు ట్రస్ట్ లోని దివ్యాంగులు పాల్గొన్నారు.

ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఒంగోలు : నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా ప్రియ దర్శిని లా కాలేజీలో బిజెపి యువ మోర్చా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగ య్యయాదవ్ రక్త దాన శిబిరంలో మాట్లాడుతూ కోహినూర్ వజ్రం కన్నా గొప్ప వజ్రాన్ని దేశ ప్రజలకు అందించిన నరేంద్ర మోడీ కన్న తల్లి తండ్రులకు దేశ ప్రజలు అందరూ చేతులెత్తి నమస్కరించ వచ్చును అని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావు మాట్లాడుతూ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ లాంటి నిస్వార్ధ సేవ చేసే వ్యక్తులు ఉండటము మన అదృష్టమ న్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పి దామోదర్, డాక్టర్ కొమ్మి నరసింహారావు, సివి రామకృష్ణారావు,సుంకర సాయి బాబా, పీవీ శివారెడ్డి,రవిశంకర్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : గ్రామ సభలు 20 నుంచి 26వ తేదీ వరకు అధికారులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులు, నియోజక వర్గ, మండల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులతో గురువారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి సుపరిపాలన అందిస్తున్న తీరును ప్రజలలోకి తీసుకు వెళ్లాలని కలెక్టర్ చెప్పారు. సంక్షోభంలోనూ సంక్షేమం అమలు చేస్తున్న తీరు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఆయా గృహాలకు గ్రామ సచివాలయాల సిబ్బందితో మ్యాపింగ్ చేయాలన్నారు. మండల విజన్, బాపట్ల విజన్ లక్ష్యంతో గ్రామసభలు చేపట్టాలన్నారు. ప్రజా ప్రతి నిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్ధంగా నిర్వహించాలన్నారు. విడుదలైన ప్రచార పత్రాలు, పోస్టర్లను ఆయా మండలాలకు తక్షణమే పంపాలని ఆయన ఆదేశించారు.సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్ఓ సీహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృద్ధాలతో రెవెన్యూ గ్రామ కచేరి ఖాళీ స్థలం

- విషసర్పాలకు నిలయంగా మారిందని ఆందోళన చెందుతున్న ప్రజలు
- షాపులు ఏర్పాటు చేయాలని ప్రజలు వినతి

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె పెద్ద పోస్ట్ ఆఫీస్ పక్కన దాదాపు 5 దశాబ్దాల క్రితం ఉన్న ప్రభుత్వ రెవెన్యూ గ్రామ కచేరి భవనం రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు తొలగించారు.అప్పటి నుండి ఈ స్థలం ఖాళీగా ఉండడమే కాకుండా అందులో చుట్టుప్రక్కల వారు చెత్తాచెదారం, వ్యర్థపదా ర్థాలు పడవేయడంతో ఖాళీ స్థలం నిండిపోయి పిచ్చి మొక్కలు దట్టంగా అల్లుకొని నిరుపయోగంగా గ్రామ కచేరి స్థలం ఉంది.కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వ రెవెన్యూ గ్రామ కచేరిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కరణం,ముని సబ్,ఈ కచేరీలో ఉండి గ్రామ రెవెన్యూ వ్యవస్థను అమలు చేస్తూ ఉండేవారు. కాలక్రమేణా మారిన చట్టాలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో వచ్చిన మార్పులకు మేరకు ఓల్డ్ టౌన్‌లోని ప్రభుత్వ గ్రామ రెవెన్యూ కచేరి భవనం శిథిలావస్థకు చేరింది. రెండు సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు భవనాన్ని కూల్చివేశారు. అప్పటి నుండి ఈ స్థలం నిరుపయోగంగా ఉండటమే కాకుండా ఎటువంటి రక్షణ చర్యలు రెవెన్యూ పరంగా అధికారులు తీసుకోకపోవడంతో నేడు ఈ ఖాళీ స్థలం నిరుపయో గంగా ఉండటమే కాకుండా చెత్తాచెదారం పిచ్చి మొక్కలకు నిలయంగా ఉంది. విషసర్పాలు సంచరిస్తూ ఉన్నాయని చుట్టుపక్కల నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి ఖాళీగా ఉన్న స్థలంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ గాని,లేదా ప్రభుత్వ పరంగా ఉపయోగపడే భవనాన్ని నిర్మిస్తే బాగుంటుందని పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,జిల్లా కలెక్టర్‌కు, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారికి, స్థానిక మండల తాసిల్దారుకి విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రేపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి గ్రామంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రేపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శివ పార్వతి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో అంగన్వాడీ,ఆశ,వర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో దట్టంగా పెరిగిన మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టారు.అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛత సేవ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామ కార్యదర్శులు, ఆశ, అంగన్వాడి వర్కర్లు,సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి గ్రామంలో ఏదో ఒక సేవా కార్యక్రమం లేదా తల్లికి ఒక మొక్క నాటే కార్యక్రమం ఈనెల 21న గ్రామాల్లో చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు జరిగే స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలు గ్రామాల్లో ప్రజలను భాగస్వాములు చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ర్యాలీలు సమావేశాలు నిర్వహించా లని ఎంపీడీవో సూచించారు.స్వచ్ఛత సేవ మిషన్ కో-ఆర్డినేటర్ ఎర్రగళ్ల నాగలక్ష్మి,ఈఓఆర్డి మల్లికార్జున రావు, పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా సలగల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : టీడీపీ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు జన్మదిన సందర్భంగా దళిత జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.సలగల రాజశేఖర బాబును ఆయన కార్యాలయంలో గురువారం కలిసి అసోసియేషన్ సభ్యులు కేక్ కటింగ్ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలు దళిత సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు వారి కార్యాలయానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాణ,టీడీపీ పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి ఆదే వంశీ, నాయకులు ఐనంపూడి షాలెంరాజు, ఆనంద్, ప్రముఖ న్యాయవాది కిషోర్ బాబు, రేగులగడ్డ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతి పౌరుడు సహకరించాలని జన శిక్షణ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామ్ సునీల్ అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో గురువారం నైపుణ్యాభివృద్ధి మరియు ఔత్సాహిక మంత్రిత్వశాఖ వారి నిర్వహించబడుతున్న జన శిక్షణ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న రాజకీయ వారసత్వం కలిగిన భారత కోసం కాదని, పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారత దేశం కోసమని, మన ముందు ఉన్న కర్తవ్యం మురికిని నిర్మూలించి మన జన్మభూమి భారత్ కి సేవ చేయడం ఎంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వి ప్రసన్న, ఎస్ మెర్సి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌లో ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి

విశాలాంధ్ర – నిజాంపట్నం : విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ లో ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి సైన్స్ పోటీలు దోహదం చేస్తాయని ఎంఈఓ – 2 శేషు గోపాలం అన్నారు.జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే "చెకుముకి సైన్స్ సంబరాలు -2024" పోస్టర్ ను గురువారం నిజాంపట్నం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ- 2 శేషు గోపాలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు సైన్స్ లో ప్రతిభా పాఠాలను వెలికితీసే విధంగా ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందన్నారు.ఈ టాలెంట్ టెస్ట్‌ను పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25,మండల స్థాయిలో అక్టోబర్ 1, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9,10 తేదీలలో జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దబ్బకూటి హరిబాబు, ప్రసాద్, చంద్రయ్య, కుమార్, యూటీ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, యుటీఎఫ్ మండల అధ్యక్షులు రాజేష్,ప్రధాన కార్యదర్శి గణేష్,నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీమన్నారాయణ,ఎంఆర్సీ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : ఐటీసీ బంగారు భవిష్యత్, సెర్ప్ సంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ముత్తాయపాలెంలోని స్థానిక హైస్కూల్ విద్యార్థులకి స్వచ్ఛత హీ సేవ పట్ల అవగా హన కార్యక్ర మానికి నిర్వహించామని సెర్ప్ సంస్థ ఏపిసి నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ శరత్ బాబు హాజరై మాట్లడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,మరుగుదొడ్డి వాడకం, పర్యావరణ పరిశుభ్రత గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులు స్వచ్ఛత హీ సేవ అవగాహనా ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రజలు అందరు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. సి.ఓ అరుణ్, బాపట్ల మండలం బి.సి సెల్ అధ్యక్షులు శ్రీనివాస రావు, గ్రామ పెద్దలు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

హెచ్ఐవీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర – కొరిశపాడు : మండలం మేదరమెట్ల సెయింట్ ఆర్నాల్డ్స్ హైస్కూల్‌లో గురువారం జిల్లా హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ టిబ ప్రాజెక్ట్ సంయుక్తంగా మీకు తెలుసా ఐఇసి హెచ్ఐవి,ఎయిడ్స్ నిర్మూలన కొరకు ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సుఖవ్యాధులు నిర్మూలన ఎస్టిఐ చికిత్సపై విద్యార్థులకు హెల్ప్ టిబ ప్రాజెక్టర్ బి.వి సాగర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేదరమెట్ల ఎస్సై ఎస్ కె.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు యువత విద్యార్థులు కృషి చేయాలని కొంతమంది యువత మాదకద్రవ్యాలకు బానిసలై విచ్చలవిడి శృంగారానికి పాల్పడుతున్నారని చిన్న వయసులోని యువత హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారని చాలా బాధాకరమైన విషయం అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆశీర్వాదం హెల్ప్ ఎంఈవి రాధా, డి.భార్గవ్, హెల్ప్ అవుట్ రిచ్ వర్కర్లు కే.కృష్ణ వేణి, కె.దుర్గా, పిఈ సువార్త, నయోమి, శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి అత్యున్నత సేవలు అందించిన మాజీ సైనికులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మాజీ సైనికుల తరుపున మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దేశ సేవ చేసే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,శరీర భాగాలనే కాకుండా ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించే సైనికులకు లబ్ది చేకూర్చే విధంగా నిర్ణయం హర్షించదగ్గ విషయం అన్నారు.రాష్ట్రంలో మొట్ట మొదట సారి మాజీ సైనికులకు కూడా ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయటానికి కాబినెట్ ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి యువగళం యాత్ర ద్వారా మాజీ సైనికుల బాధలను,సమస్యలను సంపూర్ణంగా గ్రహించిన నారా లోకేష్ బాబుకి,మంత్రి పార్థసారధి మాజీ సైనికుల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.మాజీ సైనికుల లో అనేక రకాల కులాలు మతాలకు చెందిన వారితో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మాజీ సైనికులు కూడా ఉన్నారని ప్రతి మాజీ సైనికుడు రాజకీయాలకు అతీతంగా మాజీ సైనికుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాన్ని స్వాగతించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు కూడా మొదటి సారి కార్పొరేషన్ ఏర్పడుతుంది కాబట్టి,ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి ప్రభుత్వానికి సహకరించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు,సిహెచ్ కృష్ణా రావు,మేకా ఏడుకొండల రావు,షేక్ కరిముల్లా,డి.వెంకటేశ్వర్లు,రుక్మాధర రావు,మునిపల్లె శ్రీనివాసరావు, మద్దిన సింగయ్య,పి.రాధా కృష్ణ మూర్తి తదితరులు మాజీ సైనికులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న జోగి రాజాపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన సందర్భంగా ప్రభుత్వం ప్రజలందరికీ సుభిక్ష పాలన అందిస్తుంటే బాపట్ల పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు జోగి రాజా పని కట్టుకుని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని బాపట్ల పార్లమెంట్ టీడీపీ యువత ప్రధాన కార్యదర్శి ఆదే వంశీ తెలిపారు.ఈ మేరకు పట్టణ సీఐ అహ్మద్ జానీకి లిఖితపూర్వకంగా జోగి రాజాపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆదే వంశీ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ బాపట్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి అక్రమంగా వస్తువులు చేస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తన అనుచరులను పెట్టుకొని అక్రమ వసూలు పాల్పడుతున్నారని జోగిరాజా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంస్థలపై తప్పుగా ప్రచారం చేస్తున్న జోగిరాజాపై వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు జోగి రాజాపై కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోకుంటే పోలీసు ఉన్నతాధికారులను కలుస్తామని ఎస్సీ యువత నాయకులు తెలిపారు.సీఐకి ఫిర్యాదు చేసిన వారిలో 33వ వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు,పట్టణ బీసీ సెల్ సెక్రెటరీ అంకాల శ్రీనివాస్ యాదవ్,మార్పు ఆనంద్ తదితరులు ఉన్నారు.

అన్ని దానాలలో అన్నదానం గొప్పది

విశాలాంధ్ర - చీరాల : అన్నదానం అన్ని దానాల కన్నా ఎంతో గొప్పదని, పేదలకి అన్ని రకాలుగా కామాక్షి కేర్ హాస్పటల్ తరఫున సేవలను అందిస్తా మని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ ఓల్డ్ బ్లాక్ ఎంట్రెన్స్ వద్ద హాస్పటల్‌కు వచ్చు రోగులకు ప్రతి రోజూ శ్రీచైతన్య నిత్య అన్నదాన కార్య క్రమం వెంకన్న బాబు ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపర్నె ంట్ సుభాషిని సూచనలతో నిర్వహిస్తున్నారు. గురువారం కామాక్షి కేర్ హాస్పిటల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకన్నబాబు, వెన్నెలకంటి శర్మ, నగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ వద్ద నీడ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి కడుపు నింపేందుకు ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ రేపల్లె పట్టణంలోని అంబేద్కర్ పార్కు నందు ఉదయం,సాయంత్రం వందలాది మంది భోజన ప్రియులతో కలకలలాడుతూ ఉంది.అయితే గత కొద్ది రోజులుగా వేసవి ఉష్ణోగ్రత అధికం కావడం తో క్యాంటీన్ వద్ద భోజనం కోసం వచ్చిన భోజన ప్రియులు క్యూలో బాగా ఎండలో నిలబడవలసి వస్తున్నదని ఎండవేడిమికి కొంతమంది నిరసించి పోతున్నారని తెలిపారు. ఈ నేపధ్యంలో అన్న క్యాంటీన్ పరిసర ప్రాంగణంలో షామియానా గాని లేదా చలువ పందిరి ఏర్పాటు చేస్తే బాగుంటుందని భోజనం ప్రియులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.గంటల తరబడి క్యాంటీన్ ముందు క్యూ లైన్‌లో మండుటెండలో ఉండవలసి వస్తుందని భోజన ప్రియులు తెలుపుతున్నారు. రోజురోజుకు క్యాంటీన్ వద్ద భోజనం చేసేవారి సంఖ్య పెరిగిపో వడంతో ఈ క్యాంటీన్ వద్ద బాగా రద్దీ పెరిగిపో తుంది. పట్టణ జనాభా అధికమవ టంతో పట్టణంలో మరో రెండు క్యాంటీన్లు ప్రారంభించాల్సి ఉందని సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తు న్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులతో ప్రారంభించిన ఈ అన్న క్యాంటీన్ విస్తరించాలని ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని అన్నం పెట్టిన చేతులను మరువమని భోజన ప్రియులు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు క్యాంటీన్ నిర్వహకులకు భోజన ప్రియులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చీటింగ్ కేసులో షేక్ ముంతాజ్ బేగం అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘంలో 21వ వార్డ్ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకి జరిగిన ఋణ ముల అవకతవకలపై మెప్మా సంయుక్త సంచాలకులు పి.వెంకట నారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై రేపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ మల్లికార్జునరావు తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయి షేక్ ముంతాజ్ బేగం (మున్ని) అమీర్ జానీ గురువారం పట్టణంలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి ఆమెకు 15 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.అనంతరం సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఈ కేసులో బాధితులు ఎలాంటి ఆందోళన చెంద వద్దని చట్టపరంగా మెప్మా సభ్యులకు న్యాయం చేస్తామని సీఐ తెలిపారు.

నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ ఎబిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ రేపల్లె వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఎబిఆర్.గవర్నమెంట్ డిగ్రీకళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్ర కుమార్ తెలియ జేశారు. ఈ జాబ్ మేళాకు, రిలయన్స్ ట్రెండ్స్, డిక్సన్, అపెక్స్ సొల్యూషన్ కంపెనీలు హాజరవుతాయని, 90కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు.జీతం, వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.10,000, టూరూ.15,000 వరకు ఉంటుందని వివరిం చారు. మేళాకు టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బీఎస్సీ, ఎంఎస్సీ, ఎంబీఏ, పీజీ విభాగాలకు చెందిన, 18–35 సంవత్స రాల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయో డేటా, విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ నకలు,పాస్‌పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. వివరా లకు 9347468946 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని తూర్పు పిన్నిబోయిన వారి పాలెం ఎస్టీ కాలనీ వాసులకు రత్న చారిటబుల్ ట్రస్ట్ నిత్యావసర వస్తువులు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు చేతులు మీదగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రత్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోపూరి రత్న ప్రసాద్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు,పేదల కోసం తమ ట్రస్టు ఎప్పుడు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. పేదవారికి నిత్యం అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించా లని ఉద్దేశంతో ట్రస్టు ముందుకు వెళ్ళుతుందన్నారు. అనంతరం అదివాశి కుటుంబాలకి నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో తురిమెళ్ల అమ్మేశ్వరరావు, గుదే రాజారావు,విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్, రక్షణ సైన్యం అంబేద్కర్ నగర్ సేవకులు మేజర్ దారం డేవిడ్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ జ్యేష్ట కార్యకర్త మృతి

విశాలాంధ్ర - యద్దనపూడి : విశ్వహిందూ పరిషత్ జ్యేష్ట కార్యకర్త స్వయం సేవక్ కందుల కోటేశ్వరరావు(87) ఆయన స్వగ్రామం యద్దనపూడిలో తుది శ్వాస విడిచారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన విశ్వహిందూ పరిషత్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ జేష్ట కార్యకర్తగా విశ్వహిందూ పరిషత్ నరసరావుపేట జిల్లా కార్యదర్శిగా, గత 60 సంవత్సరాల నుండి విశ్వహిందూ పరిషత్ కు విశిష్ట సేవలో అందించారు. యద్దన పూడిలో వేణుగోపాల స్వామి దేవస్థానం నిర్వహణ ధర్మకర్తగా అనేక సప్తాహాలు నిర్వ హించారు. కొంతకాలం మార్టూరులోని చిన్న జీయర్ స్వామి ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నరసరావుపేట, బాపట్ల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రిటైర్ ఉద్యోగులు స్నేహితులు, పెద్ద సంఖ్యలో హాజరై మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఘనంగా పౌష్టికాహార మాస ఉత్సవాలు

విశాలాంధ్ర - వేటపాలెం : సిమంతాలు, అన్నప్రాసాలు చిన్నపిల్లలు దృఢంగా ఉండాలంటే తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏసిడిపిఒ ఎం.సుచిత్ర తెలి పారు. వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పందిళ్ళ పల్లి సెక్టార్‌లో గల పందిళ్ల పల్లి గ్రామపంచా యతీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్రసం గించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని పిల్లలకు తప్పని సరిగా పెట్టాలని ఆమె సూచించారు. అంగ న్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్లను ఆమె పరిశీ లించి అభినందించారు. అనం తరం బియ్యం, కందిపప్పు, నూనె, బాల సంజీవిని కిట్స్, బాలా మృతం, పాలు, గుడ్లు అర్హులకు అందజే యడం జరిగింది. కార్యక్రమంలో గ్రేడ్ వన్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి, హెల్త్ ఇమాంబి, ఏఎన్ఎం విజయ కుమారి, ఎమ్మెల్కేలు గాయత్రి, భవాని, అంగన్వాడీ కార్య కర్తలు ఎస్‌పద్మ, పి.సుజాత, జి.పద్మ, హెప్సిబా, సీయోను కుమారి, షకీలా, తల్లులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

- సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50వేలు అందించిన సత్యసాయి పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - చీరాల : నేటి బాలలే రేపటి పౌరులని చిన్న వయస్సులోనే కష్టాలలో ఉన్న సాటి మనుషులకు తమ వంతు సహకారం అందించడం మంచి పరిణామమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.గురువారం చీరాల సత్య సాయి ఇంగ్లీష్ మీడియంలోని విద్యార్థులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.50వేలను ఎమ్మెల్యేకి అందజేశారు.విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తోటివారి పట్ల శ్రద్ధ చూపాల ంటూ వారికి ప్రాథమిక విద్య దశలోనే బోధించడం సమాజానికి మేలు చేసినట్లవు తుందన్నారు. తెలుగుదేశం జనసేన, బిజెపి, నాయకులు, పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ దుప్పట్లు అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం అబ్దుల్ కలాం ఫౌండేషన్ పఠాన్ అహ్మద్ బాషా గురువారం కొల్లూరి, బట్టిప్రోలు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని దుప్పట్లు అందజేశారు.

108 లో మహిళా డెలివరీ - తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఎడ మకల్లు గ్రామానికి చెందిన షేక్ ఫిర్దౌజ్ అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్న సమ యంలో 108కు సమాచారం అందించగా గిద్ద లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్న సమ యంలో ఆమె పాపకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు డిసిహెచ్ గురవయ్య ఈవి ఒటి పైలెట్ ఖాజావలి తెలిపారు. కుటుంబ సభ్యులు108సిబ్బందికిధన్యవాదాలు తెలిపారు.

గ్రామ పంచాయతీ పనులపై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలో 2023 ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 2024 మార్చి 31 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 611 పనులకు గాను 14 కోట్ల 45 లక్షల 43 వేల 274 రూపాయల ఖర్చు పై గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయా వరణంలో డ్వామా పీడీ అర్జున్‌రావు ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. డిఆర్పీలు గ్రామపంచాయతీల వారిగా చేసిన పనులపై సామాజిక తనిఖీల నివేదికలు అందజేశారు. ప్రతి గ్రామంలో చేసిన పనుల కొలతలలో తేడాలున్నట్లు డిఆర్పీలు చదివి వినిపించడంతో డిఆర్పీలు తనిఖీలలో ఒకే రకమైన తేడాలను వెల్లడించడం పట్ల ఆయన డిఆర్పిలపై అసహనం వ్యక్తం చేశారు. పలు పంచాయ తీల్లో పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం మొక్కులు లేకుండానే బిల్లులు చెల్లించడం ఏమిటని జిల్లా విజిలెన్స్ అధికారి ఝాన్సీ రాణి ప్రశ్నించారు. కొలత లలో తేడాలు పనులు చేయకుండానే ఎక్కువ మందికి బిల్లులు చెల్లించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు రికవరీలు విధించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి నిర్మలదేవి, ఎంపీడీవో ఏ శ్రీనివాసమూర్తి, ఏపీవోలు బులెన రావు, శ్రీనివాసులు, రెడ్డి, ఎస్ఆర్పి మూర్తి, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను కలసిన 'కోటపాటి'

విశాలాంధ్ర-పామూరు : మండలం లోని బోట్లగూడూరుకు చెందిన పారిశ్రామిక వేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు గురువారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గణేష్ విగ్రహానికి ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని చీలు రోడ్డులో పెద్ది సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయగా గురువారం నిమర్జనం సందర్భంగా ఆ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సై

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని హనుమంతునిపాడు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే మాధవ రావు గురువారం ఉగ్ర క్యాంప్ కార్యాలయ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే ఉగ్రకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వెలిగండ్ల ఎస్సైగా మధుసూదన్‌రావు

విశాలాంధ్ర-వెలిగండ్ల : గురువారం నూతన ఎస్సైగా మధుసూదన్ రావు బాధ్యతలు స్వీకరిం చారు. వీరు గతంలో కొమరోలు మండలం ఎస్సైగా పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీలలో భాగంగా వెలిగండ్ల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిక్షించేందుకు పనిచేస్తానని ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

విద్యార్థులను తీర్చి దిద్దేది ఉపాధ్యాయులే

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ బోధన చేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం శుభ పరిణామమని సీఎస్‌పురం మండల విద్యాధికారి జె ప్రసాదరావు తెలిపారు. బుధవారం సాయంత్రం సీఎస్‌పురం మెయిన్ స్కూల్‌లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో తోట శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంనకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సరోజనమ్మ, సునీతా దేవిలను ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ మండలంలో విద్యా గుణాత్మకతకు ఈ ఉత్తమ ఉపాధ్యాయులే నిదర్శనమని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులు సరోజనమ్మ, సునీతా దేవిలను ఏపీటీఎఫ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్, జోన్ నాయకులు దండే శ్రీనివాసులు, కె వి సుబ్బయ్య, హుస్సేన్, సి యస్ పురం మండల ఏపీటీఎఫ్ నాయకులు జె యస్ ఆనంద్ బాబు, పీ మాల కొండయ్య, సంజీవరాణి, డి పున్నమ్మ, జి వెంకటేశ్వర్లు, డి సుబ్బరాయుడు, చంద్రశేఖర్, జి రామకృష్ణ, కే చెన్నయ్య, జి పుల్లయ్య, యన్ గాంధీ, యన్ వహీద్, షేక్ రెహానా, హమద్, బి శివ ప్రసాదాచారి, చిన్న నారాయణ, పి నాగ భూషణాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మండల స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంనందు గురువారం టోర్నమెంట్ కం సెలక్షన్స్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా" ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా మరియు ఆటల - పోటీలను మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ ప్రారంభించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు రామచంద్ర కోట, బొమ్మలాపురం, వై.చెర్లోపల్లి, మోడల్ స్కూల్ మల్లికార్జునపురం, ఐనముక్కల బాలికల గురు కులం, ఏకలవ్య స్కూల్ తిమ్మాపురం, కే.జి.బి.వి - దోర్నాల పాఠశాలల నుంచి 200 మంది బాల, బాలికలు పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, ప్రతిభను చాటి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, పిడి రామ్ నాయక్, అన్ని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు,విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరుడొంక వద్ద నున్న మహిళా ప్రాంగణంలో ఈ నెల 25 వ తేదీ నుండి ఎన్టీఆర్ నైపుణ్యాభి సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మహిళలకు పెయింటింగు హ్యాండ్ ఎంబ్రాయిడరి బ్యూటీషియన్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం మేనేజర్ వై అంజమ్మ గురువారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో చేరుటకు ఆసక్తి గలవారు 18 సం.రాల నుండి 45 సం.రాల లోపు వయస్సు గలవారై ఉండి 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాల న్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకో వాలన్నారు.మరిన్ని వివరాలకు కార్యాలయ పనివేళల్లో జిల్లా మేనే జర్ ను సంప్రదించాలన్నారు.

చెకు ముఖి కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలకు చెందిన వాల్ పోస్టర్ మరియు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం గురువారం శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25వ తేదీన బుధవారం నాడు అన్ని పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు ఈ చెకుముకి సైన్స్ సంబరాలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు చక్కిలం శ్రీధర్, గుండాల ముక్తేశ్వరరావు, ఓబినబోయిన రామాంజనేయులు, ముతకపల్లి శ్రీనివాస్ రెడ్డి, బాలయోగి, దుర్గ భవాని, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కే అన్వర్ భాష డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని కోరుతూ సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మి కులు గురువారం స్థానిక తహశీల్దార్ ఎ. జితేంద్రకు వినతిపత్రం అంద జేశారు. కంభంలో ఇసుక పాయింట్లు ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 1214 మెమోను రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికులందరికీ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కమిటీ నాయకులు భూతపాటి అమృతరాజు, గన్నపూడి అబ్రహం, భవన నిర్మాణ కార్మికులు, లిఫ్ట్ మిల్లర్ యూనియన్ అధ్యక్షులు డి. తిరుపతయ్య, డి. రమణయ్య డీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

21న మండల స్థాయి ఆటలు పోటీలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఈ నెల 21న శనివారం సంతనూతల పాడు హైస్కూల్లో మండల స్థాయిలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించి అండర్ 14, అండర్ 17 విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించనున్నట్లు హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్ ఎం ఎన్ ఉమామహేశ్వరి, పీడీలు బి శ్రీనివాసరెడ్డి, కే మల్లికా రాణిలు తెలిపారు. గురువారం స్థానిక హైస్కూల్లో మండల స్థాయి ఆటల పోటీలకు సంబంధించి హెచ్ఎం ఉమామహేశ్వర అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కోకో కబాడీ క్రికెట్ బ్యాడ్మింటన్ వాలీబాల్ చెస్ యోగ తదితర పోటీలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన టీములు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని వారు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు సంబంది ంచి అండర్ 14, అండర్ 17 చెందిన బాల, బాలికలు 21న సంతనూతల పాడు హైస్కూల్లో జరిగే మండల స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనవలసిందిగా వారు కోరారు. వివరాలకు సంతనూతలపాడు హై స్కూల్ పిడి బి శ్రీనివాసరెడ్డి మొబైల్ నెంబర్ 9849118472ను సంప్రదించాలని కోరారు.

వరదబాధితుల కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని కనపర్తి గ్రామస్థులు వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఎమ్మెల్యే బి.ఎన్ విజయ్ కుమార్ పిలుపు మేరకు సీఎం సహాయనిధికి నిధులు అందించేందుకు గ్రామస్తులు ఉద్యోగులు విరాళం సేకరించారు. శుక్రవారం కూడా వసూలు చేసి ఈ నిధిని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. కనపర్తిలోని తోపుపాలెం, పల్లెపాలెం, మేకలసోమయ్య పట్టపుపాలెం, గోవిందరాజుల పట్టపుపాలెంలో విరాళాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు తుపాకుల సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీనివాసరావు, పీతా చంద్రశేఖర్, జి.శ్రీనివాస రావు, ఏసురత్నం, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం నూతన ఎస్ఐగా బాధ్యతలు సుమన్ స్వీకరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని సాధారణ ఎస్ఐల బదిలీలలో భాగంగా సీఎస్‌పురం ఎస్ఐగా నియమించబడిన ఆర్ సుమన్ గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని అసాంఘిక కార్యక్రమాల పట్ల ఉక్కుపాదం మోపుతామని అన్నారు. మండలంలో పేకాటపై నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించేవారిపట్ల అప్రమత్తంగా ఉంటామని అన్నారు. అనంతరం ఎస్ఐ సుమన్ పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భీమానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వరద బాధితులను ఆదుకోవాలని సీఎంకు ఎమ్మెల్యే వేగేశన వినతి

- సీఎంకు బాపట్ల సమస్యలు వివరణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలిసి జిల్లాలోని పలు సమస్యలు గురించి సీఎం దృష్టికి తీసుకొని వెళ్లారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను సీఎంకు వివరించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు సహాయ సహకారాలు అందించాలని సీఎంని కోరామన్నారు. తుఫాను ప్రభావంతో నియోజకవర్గంలో వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని సీఎంను కోరారన్నారు. వరద సమయంలో అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేసి రైతాంగానికి తోడుగా నిలిచామని వివరించారు. మంత్రులు జిల్లా యంత్రాంగం కంటి మీద కునుకు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా పనిచేశామని అధినేతకు తెలిపారు. నియోజకవర్గంలోని పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. తుఫాన్ వరదల కారణంగా తీవ్ర నష్టం చవిచూడాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని సీఎంకి తెలిపామన్నారు.

వరద బాధితుల రూ. లక్ష సాయం

విశాలాంధ్ర-మార్కాపురం : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం కమలా విద్యాసంస్థల ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి గురువారం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు సేవాభావంతో ముందుకు వచ్చి విరాళాలు సేకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమ ంలో కమలా విద్యాసంస్థల కరస్పాండెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ పి పవన్ కుమార్ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

అవినీతి అధికారులను అరికట్టండి

విశాలాంధ్ర - చీరాల : అవినీతిని అరికడతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అవినీతిని అరికట్టిన దాఖలాలు కనిపించలేదని చీరాలలో అవినీతి అధికారులను అరికట్టాలని సామాజిక కార్యకర్త దాసరి ఇమ్మానియేలు అన్నారు.చీరాల ఉప ఖజానా కార్యాల యం వద్ద సామాజిక కార్యకర్త దాసరి ఇమ్మానియేలు మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ నూతన కూటమి ప్రభుత్వం లో అవినీతి తగ్గకపోగా పెరిగిపోయిందన్నారు.ఉప ఖజానా కార్యాలయంలో జరిగిన అవినీతిని అంతర్గత సమగ్రంగా చిత్రీకరించారని, దాదాపుగా వంద ఫైల్లను పెండింగ్‌లో పెట్టారన్నారు.సబ్ ట్రెజరీ అధికారి ఒక మహిళా అయినప్పటికీ కార్యాలయంలో అవినీతి తగ్గకపోగ జెండర్ ఇక్వాలిటి పాటించి పోటీ పడ్డారన్నారు.జిల్లా కలెక్టర్ అవినీతి అధికారిణిని ప్రభుత్వానికి సరెండర్ చేసి అవినీతి ఉద్యోగులకు అల్టిమేటం ఇవ్వాలని కార్యాలయంలోని ఉద్యోగులందరిని సుదూర ప్రాంతాలకు బదిలీ చేసి ప్రజలకు మంచి మెసేజ్ ఇవ్వాలన్నారు.చీరాలలోని ఉప ఖజానా కార్యాల యం చిన్నదిగా వున్నప్పటికీ కొన్ని మండలాలు ఈ కార్యాలయం క్రింద వున్నాయని ఇక్కడ ఉద్యోగులు అవినీతి చేస్తే ప్రజలలో తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ మిగతా ప్రభుత్వ కార్యాలయాలలోని అవినీతి అధికారులపై కూడా దృష్టి సారించి అవినీతిని అరికట్టేందుకు కృషి చెయ్యాలన్నారు.

ప్రకృతి వైపరీత్యానికి గురైన బాపట్ల జిల్లా

- జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ వారు బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా గుర్తించి ఉపశమనం ప్రకటించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జీవో ఎంఎస్ నెంబర్ 12 రెవెన్యూ (విపత్తు నిర్వహణ) శాఖ తేదీ 18-9-2024 ద్వారా బాపట్ల జిల్లాను ప్రకృతి వైపరీత్యంకు గురైన జిల్లాగా ప్రభుత్వం గుర్తించి ఉపశమ నం ప్రకటించిందని తెలిపారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా 2024 ఆగస్టు, సెప్టెంబరు మాసములలో సంభవించిన వరదలు, భారీ వర్షాలతో రాష్ట్రంలో విజయనగరం, ఏఎస్ఆర్, కాకినాడ, ఏలూరు పశ్చిమగోదావరి, కృష్ణ గుంటూరు, బాపట్ల , పల్నాడు జిల్లాలు ప్రకృతి ప్రకోపానికి గురి అయి అతలా కుతలమై నాయి అని ఆయన అన్నారు. తద్వారా ఆయా జిల్లాల్లో మానవ,పశు ప్రాణ నష్టం,ఆస్తి నష్టం, నివాసాల ధ్వంసం వ్యవ సాయ, ఉద్యానవన పంటల నష్టం ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు పరిశ్ర మలు మొదలైనవి అంచనాలకు అందనంతగా నష్టపోవడం జరిగిం దన్నారు. ఈ నష్టాన్ని ఆయా జిల్లా కలెక్టర్లు డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి) నందు ప్రస్తావించి నప్పుడు ప్రభుత్వం వారు నష్టాన్ని స్వయంగా పరిశీలించి విజయ నగరం, ఏఎస్ ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణ గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలను ప్రకృతి వైపరీత్యాలకు గురైన జిల్లాలుగా ప్రభుత్వం గుర్తించి ఉపశమనం ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

ఓల్డ్ మద్రాస్ రోడ్డును అభివృద్ధి చేయండి

- ఈ మార్గం పర్చూరు ఇంకొల్లు ప్రాంతాల అభివృద్ధికి దోహదం
- అన్నదాతలకు కూడా ఎంతో ఉపయుక్తం
- ఆర్అండ్‌బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఓల్డ్ మద్రాస్ గుంటూరు ఒంగోలు వయా పత్తిపాడు రోడ్డును జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు.ఈ మేరకు గురువారం సెక్రటేరియట్‌లోని ఆర్అండ్‌బి మంత్రి పేషిలో కలిశారు.గుంటూరు-ఒంగోలు వయా పత్తిపాడు రోడ్డు అభివృద్ధితో ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయి అన్నారు.ఉమ్మడి గుంటూరు ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి వివరించారు.ఓల్డ్ మద్రాస్ రోడ్డు అభివృద్ధి చేయడంతో ఒంగోలు-గుంటూరు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుం న్నారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల ఒంగోలుకు గుంటూరు త్వరితగతిన గమ్యస్థానానికి చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఓల్డ్ మద్రాస్ రోడ్డు అభివృద్ధి చెందితే రహదారి ప్రాంతంతో పాటు, తీర ప్రాంత గ్రామాలకు రవాణా వ్యవస్థ సులభతరం అవుతుందని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు.ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవే పై వాహనాల రద్దీ తగ్గి రవాణా సులభతరం అవుతుందన్నారు.ఈ రహదారి నిర్మాణం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమా దాలను అరికట్టేందుకు దోహదం చేస్తుందన్నారు. పర్చూరు ఇంకొల్లు ప్రాంతాలలో అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతులకు ఎంత ఉపయోగపడు తుందన్నారు. ఇంకొల్లు పర్చూరు రోడ్డుపై శీతల గడ్డంగులు అత్యధికంగా ఉన్నాయని రైతుల పంట ఉత్పత్తులను తరలించేందుకు ఈ రహదారి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ రహదారి నిర్మాణంతో ప్రజలకు రైతాంగానికి ఉపయుక్తంగా ఉంటుందని అన్ని రహదారులకు ఈ రహదారి అనుసంధానంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు.దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.

"అర్బన్ మార్కెట్‌లో మహిళా ఉత్పత్తులు"

విశాలాంధ్ర-ఒంగోలు : స్వయం సహాయక సంఘ మహిళలు సుస్థిర జీవనోపాధుల ద్వారా నికరమైన ఆదాయ సముపార్జన మరియు ఆర్థిక స్వలాంభన కోసం మెప్మా ద్వారా ప్రతి పట్టణం నందు ప్రతి నెల మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా మహిళా ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకంనకు మార్కెటింగ్ అనుకూలత కల్పించడం జరుగు తుంది. స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర, మెప్మా మహిళా మార్ట్ ముందు గురువారం ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్ ను ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోదూరు. వెంకటేశ్వరరావు మరియు పీడీ, మెప్మా తేళ్ళ. రవికుమార్ సంయుక్తంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఉత్పత్తిదారులైన మహిళలతో మాట్లాడి వారిని అభినందం చారు.పీడీ, మెప్మా మాట్లాడుతూ మహిళా ఉత్పత్తులకు విస్తృత స్థాయి మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు మెప్మా అర్బన్ మార్కెట్, ఈ మార్ట్, మహిళా మార్ట్ వంటివి నిర్వహించడం జరుగుతుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను బ్రాడ్ గా 1) వస్త్రా 2) కథ 3) ఆభరణ 4) ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరణ చేసి అమ్మకాలు సాగిస్తున్నట్లు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో అన్ని పట్టణాలలో అర్బన్ మార్కెట్ ప్రతి నెల నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉత్పత్తిదారులైన మహిళలను కమీషనర్, పీడీ ఇరువురు అభినందించారు.గత సంవత్సరం సెప్టెంబర్ 23 నుండి నిర్వహించబడుచున్న మహిళా మార్ట్ ను సందర్శించి మరింత అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఎంఎం దొక్కా చిన కొండయ్య, సీ.ఓలు మరియమ్మ, రూపాలక్ష్మి, రమణమ్మ, రాజేశ్వరి, రత్నకుమారి, రవీందర్, సుబ్బారావు, మైమున్నిసా, మాధవి, సుజారాణి, మహిళా మార్ట్ కమిటీ సభ్యులు మరియు అందరూ రిసోర్స్ పర్సన్స్, ఎస్‌హెచ్‌జి మహిళలు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఎంఈఓ సీవీ రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. సామర్థ్యాలను మెరుగుపరచు కుంటూ విజయ బావుటాను ఎగుర వేయాలన్నారు. ఎస్జీఎఫ్ క్రీడల్లో కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనేందుకు మండలం లోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శర్మ, తిరుపతిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-మార్కాపురం : మండలంలోని గజ్జలకొండ గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 19, 20 తేదీలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో 15 ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు 350 కి పైగా అథ్లెటిక్స్ మరియు స్పోర్ట్స్ క్రీడలకు ఉత్సా హంగా పాల్గొన్నారు. క్రీడలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డా రామాంజనేయ రెడ్డి ప్రారంభించగా, ఎస్ ఎం సి చైర్మన్ జె .కోటేశ్వరరావు గ్రామ పెద్దలు ఎన్.వెంకటేశ్వర్లరెడ్డి, తలపాటి సుధాకర్ మరియు మండల క్రీడ సమన్వయకర్త పి. బాబురావు, ఏ. వెంకటస్వామి స్కౌట్ మాస్టర్ వలపూరి కొండయ్య పాల్గొన్నారు.